# పత్రికా ప్రకటన

**తేది:09.09.2021**

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాల్లో తాత్కాలిక బోధాన సిబ్బందికి వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు, రెక్టార్ ఆచార్య సిహెచ్.ఎ.రాజేంద్రప్రసాద్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్.అక్యుటర్ బాబుల ఆధ్వర్యంలో డెమో తరగతులను నిర్వహించారు. గత రెండు రోజులుగా వర్శిటీ వేమన భవనంలోని కమిటీ హాలులో తాత్కాలిక బోధనా సిబ్బందికి సంబంధిత పీఠాధిపతి, సంబంధిత పాఠ్యాంశ నిర్ణాయక మండలి అధ్యక్షులు, శాఖాధిపతిలతో కూర్చొని వారికి సంబంధించిన బోధనాంశాలు గురించి అభివ్యక్తి నైపుణ్యాల గురించి ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న పాఠ్యాంశాల సమాచార సేకరణ గురించి, బోధనా విషయంలో వారు పాటిస్తున్న ప్రణాళికల గురించి చాలా కూలంకుషంగా ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టి వాళ్ళ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన సూచనలను అందజేశారు. వారిలో కొద్ది మందికి డాక్టరేట్ పట్టాలు, నెట్, ఏపిసెట్ అర్హతలు ఉన్నట్లు గుర్తించారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**





